# వెలుగు నీడలు

**ప్రియ**

స్కూలు గంట గణగణా మ్రోగింది

పిల్లలందరూ తమని అప్పచెప్పటానికి వచ్చిన తల్లి తండ్రులకు టాటా చెప్పి క్లాస్ రూమ్స్‌లోకి వెళుతున్నారు

అయిదేళ్ల చిన్నారి అయిన రేష్మను క్లాస్‌లో విడిచి నిట్టూరుస్తూ వెనక్కి తిరిగింది మానస

అప్పుడే ఎర్రమారుతీ ఒకటి వచ్చి ఆగింది అందులోంచి తెల్లటి డ్రెస్‌లో వున్న పాప క్రిందకు దిగింది తల్లికి టా టా చెప్తూ తునీగలా క్లాస్‌లోకి వెళ్లిపోయింది మానస ముందు నుంచి సుమారు తన పాప వయస్సే వున్న పాప వైపు మురిపెంగ చూస్తూ నిలుచున్నది

ఆ పాప తల్లి కూడ పాపను చూస్తూ నవ్వుకుంటూ కారును రివర్స్ చేసింది

దూసుకుపోతున్న కారులోంచి చూసింది ఆ వ్యక్తి మానస వైపు అమె కూడ కారులోని వ్యక్తిని చూడటం జరిగింది ఆమెని 'జ్యోతి'గా గుర్తు పట్టింది

ఆమెని ఆస్థితిలో చూచి ఆశ్చర్యపోతూ ఒక సారి తన బాల్యం గుర్తుచేసుకో బోయింది కానీ ఆలోచనలు వెనక్కి నెట్టి మెల్లిగా ఇంటి వైపు నడక సాగించింది

ఇంటికి చేరుకున్నాగాని మానస జ్యోతి గురించి ఆలోచించటం మర్చిపోలేదు నెమ్మదిగా మానస మనస్సు బాల్యం వైపు నడిచింది

* * * * *

అప్పుడు తను 6వ క్లాస్‌లో వున్నది ఆ స్కూలులో నాయకురాలిలా వెలిగి పోతూండేది ఎప్పుడూ తనచుట్టూ పది మంది ఫ్రెండ్స్ తిరుగుతూ వుండేవారు చూయింగ్‌గమ్ నములుతూ అందరిపై అధారిటీ చలాయిస్తూ ఉండేది క్లాస్‌లో ఏం జరిగినాగాని తన నిమిత్తం లేకుండా జరిగేది కాదు

అటు ఇంటికి వెళ్లినా కానీ ఇంట్లో నౌకర్లపై, తల్లిపై కూడా అధారిటీ చేస్తూనే వుండేది ఒక్కటే సంతానం అవటం వలనే తల్లి దండ్రులు ఇద్దరూ కూడ గారాం చేసేశారు గారం తోటి మొండిగా తయారయ్యింది గాని చదువులో ఎప్పుడు ఫస్టే ఉండేది ఆట పాటలలో కూడ తన ప్రతిభ కనబరుస్తు చురుకుగా వుండేది

తన మొండి తనం వలన కోపం వచ్చినా గాని, చదువుల్లో గాని, ఇతర యాక్టివిటీస్‌లో గాని తన టాలెంట్ చూసి ఎదురుగా ఎవరు ఏమీ అనే వారుకాదు అదే అలుసుగా చేసుకొని తన మొండి తనం, అతిశయం ఎక్కువ అయిపోయేవి

ఒకరోజు వాళ్ల క్లాసులోకి ఓ కొత్త అమ్మాయి ప్రవేశించింది బిక్క మొహంతో దిక్కులు చూస్తూ, ఎక్కడ కూర్చోవాలో తెలీక చూస్తు నిలుచుంది ఖాళీగా వున్న మానస పక్క ప్లేస్‌లో కూర్చో బోయింది అంతా కొత్తగా వుండటం చేత అడుగులు కొంత తడబడటం చేత ముందుకు తూలబోయింది కానీ ఆసరా వున్న గోడను పట్టుకొని ఎర్రబడ్డ మొహంతో తల దించుకుని కూర్చుంది ఆ పిల్ల అవస్థ చూసి, క్లాస్‌లో వున్న పిల్లలందరూ ఒక్కసారి ఫక్కుమన్నారు

ఇంతలో క్లాస్‌లోకి టీచర్ ప్రవేశించడంతో అందరూ కాసేపు సైలెంట్ అయ్యారు

సీరియస్‌గా టీచర్ పాఠం చెబుతున్నారు కానీ తనకు మాత్రం ఏమీ ఎక్కటం లేదు తన దృష్టి అంతా కొత్త పిల్ల మీద ఉన్నది ఆ పిల్ల పేరు, ఊరు అన్ని వివరాలు అడిగి తెలుసుకోవాలని ఉన్నది కానీ ఆ పిల్ల మటుకు టీచర్ చెప్పే పాఠం శ్రద్ధగా వింటోంది పరధ్యానంగా వున్న తనను చూచి వాట్ ఆర్‌యూ డూయింగ్ , లిజన్‌టుమీ అని హెచ్చరించింది అయినా కానీ తన చెవులు పాఠం మీద లగ్నం కాలేదు

అసలే ఆ టీచర్ కూడ ఆ స్కూల్‌కి కొత్త అవటంతో తన సంగతి తెలీదు మిగతా పిల్లలందరూ శ్రద్ధగా వినటం చూసి, తను ఒక్కర్తి నిర్లక్ష్యం చేయడంతో వెంటనే ఒక ప్రశ్న వేసింది ఆ పాఠం శ్రద్ధగా వినక పోవటంతో ఆన్సర్ చెప్పలేక పోయింది వెంటనే తన ప్రక్కనే వున్న ఆ పిల్లను లేపి అడిగింది ఆ పిల్ల చక్కటి ఉచ్చారణతో ఆన్సర్ చెప్పి కూర్చో బోయింది ఆమె వెరీగుడ్ అని నీపేరు అని అడిగింది ఆ పిల్ల 'జ్యోతి' అని చెప్పగానే 'సిడౌన్ అంది ఆ పిల్ల కూర్చోబోతూ వుండగా టీచర్ చూపు కూడ ఆ పిల్ల కాలు మీద పడింది జాలిగా ఒకసారి అటుచూసి, మరల తన వైపు తిరిగి క్లాస్‌లో శ్రద్ధగా వినకపోతే ఇంక స్కూలుకు రావటం ఎందుకు అని తనను మందలించింది

అలా తనను తిట్టటం గాక, ప్రక్కవాళ్ళని ప్రశంసిస్తు తనను తక్కువగా చూడడం భరించలేక పోయింది ఆవిధంగా మొదటి రోజు నుంచే జ్యోతి పై ద్వేషం కలగ సాగింది ఎప్పుడూ అందరి చేత శెబాష్ అనిపించుకుంటూ, అందరి ప్రశంసలు పొందే తను అవమానం పాలు అవటం చేత ఆ కొంచెం సేపటిలోనే ఆ పిల్లపై ఒక విధమైన కసి పెరిగింది దానికి తోడు ఆ పిల్ల యొక్క అవిటితనం కూడ తోడు అవటం చేత తను ఎగతాళి చేయటానికి, ఏడిపించటానికి అడ్డులేకుండా పోయింది

కానీ స్వతహాగా సర్దుకు పోయే స్వభావం వున్న జ్యోతి ఒక పక్క బాధగా వున్నాగానీ తను అంటే ఒక రకమైన అభిమానం ఉండేది

అలాగే తోటిపిల్లల వెక్కిరింపులతోను తన అపహాస్యంతో, రోజులు గడుస్తున్నాయి చదువు లోను, ఇతర వాటిల్లోను తనకంటే జ్యోతిదే పై చెయ్యి అయ్యేది తను ఎంత ఏడిపించినా, ఏ మాత్రం బెంగపడక జ్యోతి మాత్రం అలాగే ఎదుర్కొంటూ వుండేది

తనకంటే ఫస్టు వచ్చిందన్న ఉక్రోషంతో ఏం చెయ్యాలో తెలీక, అసలే అతిగా అతిశయము ఉండటంతో మాటి మాటికి ఆమె అవిటితనాన్ని ఎత్తి చూపుతుండేది

ఒకసారి తన 'బర్త్‌డే' అని ఫ్రండ్స్ అందరిని ఇంటికి ఆహ్వానించింది అందరితో పాటే జ్యోతి కూడ వచ్చింది

కావాలని తన డ్రస్‌ను, ఆమె వేష బాషలను వెక్కిరించింది

ఈ కుంటి కలాసం ఇలాంటి పార్టీలకు రాక పోతే ఏమయ్యింది అని ఎగతాళి చేసింది పాపం ఆ అవమానం భరించలేక, ఏడుస్తూ కుంటుతూ, వేగంగా వెళ్లిపోయింది

పాపం ఆ తర్వాత జ్యోతిలో చాలా మార్పు వచ్చేసింది ఇది వరకులా పిల్లలందరూ ఏం అన్నా పట్టించుకోకుండా చిరునవ్వు నవ్వి ఊరుకోవడం లేదు అసలు వీళ్ల నెవ్వరిని పట్టించుకోవటం లేదు సీరియస్‌గా చూసి తన పనిలో మునిగిపోయేది

అలా రోజులన్నీ గడిచి పోయాయి ఒక రోజు తను ప్లేగ్రౌండ్‌లో ఆడుకుంటున్నప్పుడు తన మెడలోని చైన్ గోల్డ్‌ది జారి పోయింది వర్షం వచ్చే సూచనలు వుండటం చేత అది గమనించకుండా ఇంటికి వెళ్లి పోయింది తను అది వెనకాల నెమ్మదిగా నడిచి వస్తున్న జ్యోతికి కనబడింది అది తీసుకుని చాలా దూరం ఉన్న మా ఇంటికి వచ్చింది ఆ పిల్ల యొక్క నిజాయితీ చూసి మమ్మి చాలా ఆశ్చర్య పోయింది పాపం! నడవలేక పోయినా గానీ చినుకులు పడుతున్నా గూడా ఇంతదూరం నడిచి వచ్చి నందుకు మమ్మి చాలా నొచ్చుకుంది డ్రైవర్‌ని పిలిచి వాళ్ల ఇంటి దగ్గర డ్రాప్ చేసి రమ్మంది కానీ జ్యోతి

వద్దని చెప్పి నడుచుకుంటూ వెళ్ళి పోయింది

కానీ ఇంతలోకి పెద్ద వాన వచ్చేసింది అంత వానలో తడిచి వెళ్ళటం వలన జ్వరం వచ్చేసింది జ్యోతికి వారం రోజులు స్కూలుకి రాలేక పోయింది ఆ తరువాత తను పలకరించబోయినా ముభావంగా ఉండిపోయింది జ్యోతి తను 'సారీ' చెబుదామన్నా పట్టించుకోలేదు ఏం తనకే అంత టిక్కు ఎందుకని ఊర్కుండి పోయింది తను కూడాను

చివరకు టెంత్ క్లాస్‌లోకి వచ్చేసింది తాను అందరూ చదువుమీద శ్రద్ధ పెంచారు రోజులు వేగంగా గడిచిపోయి పరీక్షలు కూడా వచ్చేసినవి అంతా అయినాక సరదాగా పిక్చర్‌కి వెళదామన్నా గానీ జ్యోతి తను రాను అంది వాళ్ళ నాన్నగారికి ఇంకో వూరు ట్రాన్స్‌ఫర్ అయింది ఇంట్లో పని ఉంది అని చెప్పి ఇంటికి వెళ్ళి పోయింది

సెలవలు గడిచి రిజల్ట్స్ వచ్చేలోగా జీవితంలో చాలా మార్పులు వచ్చేశాయి బిజినెస్‌లో ఏదో లాస్ రావడంతో డాడీకి సడన్‌గా 'హార్ట్ ఎటాక్' వచ్చింది మమ్మిని తనని వంటరిగా వదిలేసి శాశ్వతంగా కన్ను మూసేసారు డాడీ పోవడంతో ఆస్తి అంతా అప్పుల వాళ్ళకి పోయింది సరిగా పట్టించుకొనే వాళ్ళు లేకపోవటంతో కొంత పోయింది మమ్మీ అవన్నీ గమనించే స్థితిలో లేదు కొంత దుఃఖం మరిచి మమ్మీ కొంచెం గమనించే టప్పటికి ఏదో కొంత మాత్రం తప్ప ఏమీ మిగల లేదు తమకు

పరిస్థితులు కూడ కొంచెం తారుమారు అయ్యేసరికి తనకు కూడ కొంచెం చదువుమీద ఇంటరెస్ట్ తగ్గింది ఇది వరకటి అహం, అతిశయం కొంచెం నెమ్మదించాయి ఎలాగో మనసు కుదుట పరుచుకొని తనని ఇంటర్‌లో చేర్పించింది మమ్మి తను ఎలాగో చదువు కొన సాగిస్తుంది కానీ మమ్మి ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది తను కూడ కన్ను మూసే లోపే తనని ఒకరికి అప్పజెప్పితే తన బాధ్యత నెరవేరుతుందని అనుకోసాగింది ఆస్థి, అంతస్తు అంతా వున్నప్పుడే బంధువులు కానీ, మిత్రులు కానీ మనచుట్టూ చేరతారు అవి లేనపుడే తెలుస్తుంది ఎవరి ఆంతర్యం ఏమిటో మమ్మి వయసు ఎంత అయిపోయిందని? అప్పుడే ఆమె వైరాగ్యం లోకి దిగి పోయింది ఎలాగో అలా తంటాలుపడి ఎవరో దూరపు బంధువుల అబ్బాయి సంబంధం ఒకటి సెటిల్ చేసింది తనకు అపుడు తను ఇంటర్ పూర్తి చేసింది డిగ్రీలో చేరతానని ఎంత పట్టు పట్టినా కానీ ఆమె ఒప్పుకోలేదు నేను కూడా దాటి పోతే ఇంకనీకు దిక్కెవరు? అని బలవంతంగా పెళ్ళికి ఒప్పించింది

ఎలాగో పెళ్ళి అయిందని పించారు అలా ఆమె అన్నట్టు గానే పెళ్ళి అయిన ఆరు నెలలకు అమ్మ కూడా కాలం చేసింది అకాల వార్ధక్యం, అనేక దిగుళ్ళతో ఆమెను మృత్యువు వరించింది

ఇంక తన అత్త వారు తనవైపు ఎవరు లేరు అన్న ఉద్దేశ్యంతోనూ, కట్న కానుకలు అవి ఇవీ చాలలేదు అని సాదించ సాగార్లు భర్త ఏదో కొంచెం బాగానే చూసేవాడు ఒక సంవత్సరం గడిచేటప్పటికి తనకి ఇంకా పిల్లలు పుట్టక పోయే సరికి అత్తగారి ఆరడి ఎక్కువయ్యింది అప్పుడే ఎంత వయసు వచ్చిందని? నిండా ఇరవై సంవత్సరాలు కూడా పూర్తి అవలేదు తనకి కానీ ఆ విషయం ఆవిడకి అర్ధం అయ్యేట్టు చెప్పేవారు ఎవరు?

ఇంకో అయిదు సంవత్సరాలు గడిచేయి అపుడు తనకి పాప కలిగింది పాప పుట్టిన సందర్భంగా ఏడాది లోపున తిరుపతి ప్రయాణం అయ్యారు భర్తతో సహా

ఆ ప్రయాణం కూడా తన దురదృష్టానికే అయ్యింది వచ్చేటప్పుడు జరిగిన యాక్సిడెంట్‌లో భర్త కూడా దూరమయి పోయాడు పాప, తను ఎలాగో అలా బతికి బయట పడ్డారు కానీ పాపకు మటుకు కాలు దూరమయ్యింది రెండేళ్ళకే తన చిన్నారి పాప కాలు పోగొట్టుకుంది దుఃఖం దిగమింగుకుని ఎలాగో తన ఊరు చేరుకుంది తమ కొడుకు నీ దురదృష్టం వలనే పోయాడంటూ తనని వేరు చేశారు అత్తవారు

పాపను పెట్టుకొని ఈ ఊళ్ళో ఏదో తనకు వచ్చిన విద్యలతో ఇలా బతుకు సాగించుతున్నది

ఒక్కోసారి అనిపిస్తూ వుండేది తనకు, పాపం కాలు లేని జ్యోతిని పది మంది ముందు హేళన చేయటం అవమానించటం వల్లనే తన పాపకు కూడా ఇలా జరిగిందేమో అని

గతం అంతా గుర్తుకు వచ్చిన మానస మనస్సు అంతా దుఃఖంతో నిండిపోయింది ఈ లోకానికి వచ్చిన మానస అపుడు టైము చూసుకొంది టైము అప్పుడే 4గం లు దాటి పోతున్నది అరె! పాపను తీసుకొచ్చే టైము అయిపోతున్నది అని గబ, గబా బయల్దేరసాగింది ఇంతలో బయట కారు ఆగిన చప్పుడు వినబడినది ఎవరా? అని బయటకు వచ్చిన మానసకు పాప చేయి పట్టుకొని మెల్లిగా



క్రిందకు దింపుతున్న 'జ్యోతి కనబడింది జ్యోతిని ఆస్థితిలో చూడగానే చాలా సంతోషం వేసింది ఏమిటో ఇదివరకు మనస్తత్వం వేరు ఇప్పుడు జరిగిపోయిన పరిస్థితులను బట్టి తను చాలా మారిపోయింది కానీ తను మామూలుగా బయటికి మాట్లాడితే జ్యోతి ఏమనుకుంటుందో అని బయమేర్పడింది

సంశయాన్ని పక్కకు నెట్టి లోపలికి ఆహ్వానించింది జ్యోతిని

లోపలికి వచ్చిన జ్యోతి, మానసను, ఆమె యొక్క పరిస్థితులను మెల్లిగా మనస్సులో అంచనా వేయసాగింది అంత ఉన్నత స్థానంలో వుండటం వలన కించిత్ గర్వం కూడ లేదు జ్యోతి మామూలుగా మాట్లాడసాగింది చిన్నప్పటి సంగతుల్ని అడిగి, తన విషయాలను చెప్ప సాగింది

అలా ఒక గంట గడిచాక ఇంటికి బయల్దేరింది

పాప పరిస్థితి గమనించాక, ఆమెకు రోజూ స్కూలుకు అప్పచెప్పటం, మళ్ళీ తీసుకు రావడం కష్టం అయిపోతుంది అని గ్రహించి వాళ్ల పాపతో పాటు రోజూ మానస వాళ్ల పాపను కూడ స్కూలు దగ్గర దింపమని, తీసుకెళ్లమని డ్రైవర్‌కి చెప్పింది జ్యోతి

మానస పరిస్థితి గమనించింది జ్యోతి ఒక రోజు ఆమెను బుజ్జగించి తను విడిపోయిన దగ్గర్నించి ఏం జరిగిందో అడిగి తెలుసుకుంది ఆమె చెప్పిందంతా విని జ్యోతి గుండె బరువెక్కింది అంత సరదాగా హుందాగా తిరిగే మానస జీవితం ఇలా అయిపోయింది? అని బాధ పడింది ఆమెకు ఎలా అయినా ఒక మంచి దారి చూపాలి అని అనుకోసాగింది రేపే తనకు తెలిసిన ఏదైనా ప్రైవేట్ కంపెనీలో చిన్న ఉద్యోగం ఇప్పించాలనుకొన్నది

పాప కూడా తను బాల్యంలో పడ్డ అవమానాలు, బాధలు పడకూడదు అనుకొని పాప జీవితానికి ఒక గమ్యం ఏర్పరచాలని అనుకొన్నది

మానస తనను చిన్నతనంలో చేసిన అవహేళనలు, అవమానాలు గుర్తు వచ్చి ఒకోసారి ఆమెకు సరైన గుణపాఠం జరిగింది అనిపించేది, కానీ అంతలోనే వివేకం వెన్ను తట్టగా ఆ తల్లీ, కూతుళ్లకి తనకు చేతనయినంత సాయం చేయాలని నిర్ణయించు కొంది

మరొక రోజు తీరిక చేసుకొని మానస ఇంటికి బయల్దేరింది జ్యోతి కొంతసేపు క్షేమ సమాచారాలు అయినాక మెల్లిగా తను టెంత్ క్లాస్ తరువాత జరిగిన విషయాలు మెల్లిగా చెప్ప సాగింది

టెంత్ క్లాస్ వరకు గర్ల్స్ స్కూలులో చదివిన తను ఆ తర్వాత కాలేజీలో చేరటానికి చాలా బయపడింది తల్లీ, తండ్రి చదువు పాడు చేసుకోవద్దు అని ఎంతో బ్రతిమాల సాగారు కానీ తను స్కూలులో అప్పటి వరకు పొందిన అవమానాలు గుర్తుకు వచ్చి చదువు కోడానికి బయటకు వెళ్లడానికి అంగీకరించలేక పోయింది జ్యోతి

మంచి మార్కులతో పాస్ అయిన పిల్ల భవిష్యత్తు చదువు లేక పోతే ఏమవుతుందోనని జ్యోతి వాళ్ల నాన్నగారు దిగులుపడసాగారు

ఇంతలో ఎవరో తెలిసిన వాళ్ళు ఇలా వికలాంగులు అయిన వారికి కృత్రిమ అవయవాలు ఏర్పరుస్తారు అని తెలియ చేశారు కానీ అది చాలా దూరంలో వున్న వూరు 'జైపూర్' అని అక్కడ కృత్రిమ అవయవాలు ఏర్పరచుకొని, ఆత్మ స్థయిర్యంతో జీవితం గడిపే వాళ్ళు వున్నారు అని చెప్పారు అక్కడకు వెళ్ళాలన్న, ఆ వైద్యం చేయించాలన్న డబ్బు అవసరం అవుతుంది అం అయి బాధ పడసాగాడు కానీ కూతురు బవిష్యత్తు కోసం తనకు పెద్దలు మిగిల్చిన ఆస్తి అయిన అరెకరం పొలం అమ్మి తనను జైపూర్ తీసుకెళ్ళారు

కృత్రిమపాదం ఏర్పడిన తరువాత జ్యోతికి జీవితం మీద ఆసక్తి కలిగింది చదువుకోవాలని ఉబలాటం కూడా కలిగింది నాన్న గారు కష్టపడి అంత చేసినందుకు తను బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని నిర్ణయించు కొన్నది

అదే ఆత్మ స్థైర్యంతో కాలేజీలో చేరి చదువు కొనసాగించింది మంచి మార్కులతో డిగ్రీ పాసయ్యింది

తరువాత కాంపిటీషన్ ఎగ్జామ్స్‌లో పాసై, ఫస్ట్ టైమే ప్రొబేషనరీ ఆఫీసరుగా సెలక్ట్ అయ్యింది భర్త కూడా ఒక పెద్ద ఇంజనీరు అని తన విషయాలన్నీ చెప్పింది జ్యోతి

నేను చిన్నప్పుడు పొందిన అవమానాలకు నీ కూతురు కూడా నాలాగా కుంచించుకు పోకుండా, నేను పాప జీవితానికి మంచి దారి చూపదలచుకొన్నాను అని చెప్పి పాపను కూడ జైపూర్ తీసుకుని వెళతానని చెప్పింది

తను చేసిన పనులు ఏమీ మనసులో పెట్టుకోకుండా, మంచి మనసుతో పాప బవిష్యత్తు బంగారు బాట చేస్తానని అని చెప్పిన జ్యోతి మానస కళ్లకు దేవతలా కనబడసాగింది

* * * * *

మామూలుగా నడుస్తున్న కూతుర్ని చూసి మానస మనస్సు తృప్తితో నిండిపోయింది పాపను అప్పజెప్పి వెనక్కి తిరిగి వెళుతున్న జ్యోతికి కన్నీళ్లతో రెండు చేతులెత్తి నమస్కరించింది □

## గడుసులోకం

–బాబు

